# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థికి బంగారు పతకం



చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 19 : క్రీడల వలన విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు తరగతి గదిలో ఎదురవుతున్నటువంటి ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థులకు ఎన్నో రకాలుగా లాభాలు చేకూరుతాయని ముఖ్యంగా వారికి చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. క్రీడల యొక్క విశిష్టతను దృష్టిలో పెట్టుకొని పాఠశాల ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు ప్రతిరోజు క్రీడల పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తూ పోటీలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ప్రాథమిక దశలో పాఠశాల స్థాయిలో అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను వివిధ స్థాయిలో నిర్వహించబడేటువంటి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని వారు చెప్పారు. ఇటీవల కాలంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో నిర్వహించినటువంటి కరాటే ఓపెన్ చాంపియన్షిప్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి అశ్వాన్ కృష్ణ యాదవ్ మూడో తరగతి రాష్ట్రస్థాయిలో ఘనవిజయాన్ని నమోదు చేశాడని హర్షం వ్యక్తం చేశారు. బంగారు పతకంతో పాటు మొదటి స్థానాన్ని కేటాయించడం జరిగిందని వారు తెలిపారు,

19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 20 జూలై 2025 పేజీలు : 8

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## -రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూలై 19.: రాష్ట్రంలోని మహిళా స్వశక్తి సంఘాలు ఆర్థిక సాధికారిత కల్పించడానికి, అన్ని రంగాల్లో మహిళల నుబలోపేతంచేయడం కోసమే ప్రభుత్వం ఇందిరా మహిళాశక్తి ఉపాధికార్యక్ర మాలు అమలు చేస్తున్నట్లు రాష్ట్రఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం రాజారాంపల్లె ఎస్ ఆర్ గార్డెన్ లో శనివారం జరిగి న ఇందిరా మహిళా శక్తి సంబరా లలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి మంత్రి అడ్లూరిపాల్గొని మాట్లాడారు.వడ్డీ రాయితీ కింద 4 వేల 683 స్వశక్తి సంఘాలకు 5 కోట్ల 70 లక్షల రూపాయల చెక్కులను, స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 40 పట్టణ మహిళా పొదుపు సంఘాలకు 32 లక్షల రూపాయ ల చెక్కులను, ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా 10 మంది లబ్ధిదారు లకు పట్టాలను పంపిణీచేసి, నూతనంగా మంజూరైన 5, ఆర్టీసీ బస్సులను రాష్ట్రమంత్రి అడ్లూరి ప్రారంభించారు.మహిళ లను కోటీశ్వరులుగాచేయాలన్న లక్ష్యం తోనే ప్రభుత్వం వివిధ రకాల ఉపాధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. దీనిలో భాగంగా వడ్డీలేని బ్యాంక్ లింకేజి రుణాలు,ప్రమాద బీమా, ఫుడ్ ప్రాసెస్ యూనిట్లఏర్పాటు, పాడి పశు వుల పెంపకం,ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టీసి కి అద్దె బస్సులు, పాఠశాల విద్యార్థుల కు ఏకరూపదుస్తులుకుట్టించడం వంటి అనేక ఉపాధి మార్గాలు అన్వేషిస్తున్నట్లు తెలిపారు. క్యాంటీన్ వ్యాపారాలతో అదనపు ఆదాయం, లభిస్తుంద ని, మంజూరి అయిన బస్సుల ను ఆర్టీసికి అద్దెకు ఇవ్వడం వల్ల నెలకు 70 వేలఆదాయం వస్తుం దని,మహిళా సంఘాలు వారికి అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని, మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల బీమా అందిస్తున్నామని,మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని,అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ధర్మపురి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటులో మహిళలను భాగస్వామ్యం చేస్తూ వారికి పనులను కేటాయించడం జరిగిందని,127 ప్రభుత్వ స్కూళ్లలో మరమ్మతు లు చేయించడం జరిగిందని, ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి, బుగ్గారం, గొల్లపల్లి, వెల్గటూర్, ధర్మారం మండలాల కు 5,బస్సులు మంజూరు చేసి నట్లు మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు.ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికోసం చేపడుతు న్న వివిధఉపాధికార్యక్రమాలను మహిళాసంఘాలుసద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘ సభ్యులు,అధికారులు,ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు కార్య కర్తలు తదితరులుపాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుల అరెస్టు

## వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పీ



చురకలు విలేకరి, వెల్గటూర్, జులై 19: వెల్గటూర్ మండలంలోని కోటిలింగాల రోడ్డులోని వైన్స్ షాపు వెనుకాల ఈనెల 17న సల్లూరి మల్లేష్ (26) అనే యువకుడు హత్యకు గురయ్యాడు. ఈ కేసులో నిందితులైన నైనాల రాజి రెడ్డి, నైనాల మల్లారెడ్డి, చింతల హరీష్ ను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ తెలిపారు. శనివారం వెల్గటూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైనాల మల్లారెడ్డి కుమార్తెను సల్లూరి మల్లేష్ గత కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తుండగా, పలుమార్లు మల్లేష్ ను మదలించి, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని, అయినా మల్లేష్ తన తీరును మార్చుకోకుండా ప్రేమించాలని యువతి ఇంటికి వెళ్లి బెదిరింపులకు గురి చేశాడని తెలిపారు. యువతి తన తండ్రి నైనాల రాజిరెడ్డికి జరిగిన విషయం తెలుపగా, రాజిరెడ్డి తన తమ్ముడు చైనాల మల్లారెడ్డి, అతని స్నేహితుడు చింతల హరీష్ లకు తెలిపాడు. జులై 17 గురువారం సల్లూరి మల్లేష్ ను పోలీస్ స్టేషన్కు తీసుకవెళ్తామని చెప్పి వెల్గటూర్ మండలంలోని కోటిలింగాల వైన్స్ షాపు వెనుకాల తీసుకొని వెళ్లి వారు వెంట తెచ్చుకున్న కత్తులతో దాడి చేసి హత్య చేసి అక్కడి నుండి పారిపోయారు. శనివారం నిందితులైన నైనాల రాజిరెడ్డి, చైనాల మల్లారెడ్డి, చింతల హరీష్ లను అరెస్టు చేసి వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన కత్తి, రక్తపు బట్టలు, సెల్ఫోన్లను స్వాధీనం చేసుకొని రిమాండ్కు తరలించినట్లు డిఎస్పీ వెల్లడించారు. ఈ సమావేశంలో ధర్మపురి సీఐ ఏలేటి రాంనర్సింహారెడ్డి, వెల్గటూర్ ఎస్ఐ ఉమాసాగర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణంలో

# అందరిని కలుపుకొని వెళ్ళాలి

## రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. మరో 4 లక్షల నగదు ఆర్థిక సహాయం అందజేత



చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూలై 19 : జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండల కేంద్రంలో నూతన అయ్యప్ప ఆలయ నిర్మాణం విషయంలో పార్టీలకు అతీతం గా అందరిని కలుపుకొని వెళ్లి త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం అయ్యప్ప ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి గతం లో ఇచ్చిన లక్ష ఆర్థిక సహాయం తో పాటు మరో 4 లక్షల నగదుఆర్థికసహాయాన్ని మంత్రి అడ్లూరి ఆలయ నిర్మాణ కమిటీకి అందజేశారు.ఆలయ స్థలంతోపాటు అన్నిరకాలుగా తనవంతు సహకారం అందిస్తూ వస్తున్నానని,స్థపతి సూచనల మేరకు శాస్త్రీయంగా ఆలయ నిర్మాణ పనులు చేపట్టాలని, రాష్ట్ర రహదారిని ఆనుకొని నదీ తీరంలో అయ్యప్ప ఆలయం నిర్మాణం జరగడంతో రాబోయే రోజుల్లోఅత్యంతభక్తులఆదరణ పొందుతుందని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పరుగు పందెంలో జిల్లా స్థాయిలో విజ్డం హై స్కూల్ విద్యార్థిని వి.హారిణి



**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి , జూలై 19 :** అథ్లెటిక్స్ పోటీలో అండర్ 14 విభాగంలో– 60 మీటర్ల పరుగు పందెంలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన విజ్ డం హై స్కూల్ 8వ. తరగతి విద్యార్థిని వి.హారిణి.ఆగస్టులో జరిగే రాష్ట్రస్థాయి కి ఎంపికైనందున ఈరోజు పాఠశాలలో విద్యార్థినిని ఘనంగా సన్మానించి అభినందించాము.ఈ కార్యక్రమంలో పాఠశాల కరాస్పాండెంట్ రామారావు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పీఈటీలు హరీష్, సాయి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న బోనాల జాతర



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 19 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఆషాడమాస బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో అమ్మవారి బోనాలు ఏర్పాటుచేసి ఆషాడ మాస బోనాల గురించి ప్రిన్సిపాల్ జ్యోతి విద్యార్థులకు వివరించారు. పాఠశాలలో పోతురాజు నృత్యాలు, చిన్నారుల దాండియా వేశాదరణ, డప్పుల చప్పట్ల మధ్య బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల నిత్య ప్రదేశంలో ఆహుతులు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి, విద్యార్థులు దివ్య, కరుణ, రాము, ,కిరణ్, ఫిరోజ్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పరామర్శ

**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 19 :** జగిత్యాల మండలం చలిగల్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ముస్కెం పోచమ్మలు గౌడ్ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో శస్త్రచికిత్స కాగా శనివారం ఆయనను ఎమ్మెల్సీ ఎల్ రమణ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ప్యాక్ ఛైర్మెన్ ఆయిల్నేని సాగర్ రావు, కుంటి వెంకన్న,వేయిగల్ల బురగంపల్లి గంగాధర్, లక్మన్,వెల్మల రాములు తదితరులున్నారు.

## శ్రీధర్ బాబుతోనే కష్టపడ్డ కార్యకర్తలకు న్యాయం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 19 :** మంత్రి శ్రీధర్ బాబు తోనే కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుంది అని రామగిరి మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ పేర్కొన్నారు.దివంగత శ్రీపాదరావు హయాం నుండి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడుగా మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నో దశాబ్దాలుగా కాంగ్రెస్ కు సేవలు చేస్తూ దుద్దిళ్ల కుటుంబానికి నమ్మిన బంటుగా ఉన్న కోట రాజబాబుకు తగిన న్యాయం జరిగిందని దేవక్క కొమురయ్య గౌడ్ పేర్కొన్నారు. గతంలో రాజబాబుకు కాలేశ్వరం దేవస్థానం ఛైర్మన్ గా మహాదేవపూర్ సర్పంచ్ గా ఎన్నో అవకాశాలను కాంగ్రెస్ పార్టీ మరియు దుద్దిళ్ల కుటుంబం కల్పించిందని వారు పేర్కొన్నారు. ఆయనకు మరోసారి జిల్లా స్థాయి పదవి ఇవ్వడం పట్ల ఆరెల్లి దంపతులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు శ్రీధర్ బాబు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తున్నారని అన్నారు. అలాగే జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ గా నియమితులైన కోట రాజబాబుకు దేవక్క కొమురయ్య గౌడ్లు శుభాకాంక్షలు తెలియజేశారు. మంథని నియోజక వర్గంలో అభివృద్ధికి మారుపేరు శ్రీధర్ బాబు నిలుస్తున్నారని అన్నారు.

# నిజమైన లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు

**-సన్న బియ్యం ఇచ్చే రాష్ట్రం దేశంలో తెలంగాణ...**

**-గత పాలకులు వడ్ల కటింగ్ పేరుతో రైతులను నట్టేట్ట ముంచారు...**

**- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 19 :**పెద్దపల్లి మండలం పాలితం, కాసులపల్లి, గోపయ్యపల్లి గ్రామాల్లో శనివారం రోజున సీసీ రోడ్లు, డ్రైనేజీలు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసి ముగ్గులు పోసి భూమి పూజ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సర కాలంలోపే 10 సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది అన్నారు గత బిఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాలు ఈ తెలంగాణ రాష్ట్రం ఎంతో వెనుకకు పోయిందని ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని, రైతులకు రుణమాఫీ చేయలేదని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వడ్లు తరుగు పేరిట దోపిడి చేశారే తప్ప అభివృద్ధి ఎక్కడ జరిగిన దాఖలాలు లేవు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేశారని అన్నారు.. అలాగే తొమ్మిది రోజుల్లోనే రైతన్నల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయాన్ని అందించామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్న ఖాతాల్లో రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని జమ చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. గత పది సంవత్సరాలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూశారు కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందాని అలాగే 29 రాష్ట్రలలో సన్న బియ్యం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా నిరుపేదలందరికి సన్నబియ్యం అందించి మూడుపూటలా భోజనం చేసేలా తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ. 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ.38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ప్రకటించడంతో సీడ్ కంపెనీలు వరి విత్తనాలు ఉచితంగా ఇవ్వడంతో పాటు ఆ పంట రైతు చేతికొచ్చే వరకు సీడ్ కంపెనీలే ఖర్చులు భరిస్తున్నాయని అంతేకాకుండా గత సంవత్సరము కంటే రెండు వేల రూపాయలు కంపెనీలు పెంచడంతో రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు లాభం వస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారు సన్న వడ్లకు బోనస్ పెంచడంతో సీడ్ కంపెనీలు కూడా రైతులకు లాభాలు చేయక తప్పడం లేదు అన్నారు. ఈ వేసంగిలో గుంట ఎండకుండా సాగునీరు అందించడం జరిగిందని అన్నారు అలాగే బి. ఆర్. ఎస్ పాలనలో సన్న వడ్లు పండించాలని చెప్పి రైతులను నట్టేట ముంచారని పేర్కొన్నారు రైతులు పండించిన పంటలకు వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేసిన ఘనత తమదేనని అలాగే గతంలో ఇసుక, మట్టి అమ్ముకున్న పాలకులు ఉన్నారని ప్రస్తుతం తాము అతి చౌకగా ఇసుకను అందిస్తున్నామని అన్నారు అలాగే దశలవారీగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని పేర్కొన్నారు.. సంవత్సర కాలంలోనే ఎన్ని సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధితో ముందుకు పోతున్న గ్రామాల ప్రజలు నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించినట్లు నేను సూచించిన అభ్యర్థిని జడ్పిటిసి,ఎంపిటిసి, సర్పంచ్ వార్డ్ మెంబర్లుగా గెలిపించాలని ప్రజలను కోరారు..ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, డైరక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు...!

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 19.** విద్యుత్ ప్రమాదరహిత లక్ష్యంతో మనమందరం ముందుకు సాగుదామని పెద్దపల్లి సర్కిల్ సూపరింటెం డింగ్ ఇంజనీర్ గంగాధర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు, రైతులు సంబంధిత పరిధిలో ప్రమాద భరితంగా, వదులుగా ఉన్న విద్యుత్ తీగలు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల గద్దెలు, వంగిన స్థంబాలు, రోడ్ పై గుండా తక్కువ ఎత్తులో ఉన్న లైన్ క్రాసింగ్ , తదితర ప్రమాదకరంగా వాటిని గమనించిన వెంటనే ఆ పరిధిలోని సెక్షన్ ఆఫీసర్, గ్రామ స్థాయిలో ఉండే లైన్ మెన్ కు సమాచారం అందిం చాలని తెలిపారు. జీరో ఆక్సి డెంట్ లక్ష్యంలో భాగస్వాము లు కావాలని పిలుపునిచ్చారు. తమ దృష్టికి వచ్చిన విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని తద్వారా విద్యుత్ ప్రమాదాలను



నివారించగలు గుతామని స్పష్టం చేశారు. విద్యుత్ ప్రమాదాల నివారణ కు ప్రజల సహాయ సహకారా లు కావాలని కోరారు. విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవ హరించాలని ఎట్టి పరిస్థితుల్లో స్వంతంగా పనులు చేయకూడ దని సూచించారు. భారీ వర్షాలు, గాలి దుమారాల వల్ల విద్యుత్ తీగలు తెగి పడితే వెంటనే సమాచారాన్ని ఏఈలకు తెలియజేయాలని కోరారు. తడిగా ఉన్న స్థంబాల ను ముట్టుకోకూడదని చెప్పారు. ఇంటిలోకి వచ్చే సర్వీస్ వైర్ లకు అతుకులు లేకుండా, అలాగే ఇనుప రేకుల గుండా వెళ్లకుండ చూడాలని చెప్పా రు. పశువుల కాపరులు పశువులను విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, లైన్ల దగ్గరి కి ,వెళ్లకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. వినియోగ దారులకు నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా వారి సహాయ సహకారాలతో మరింత ఉత్తమైన సేవలు అందించడానికి ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని, ఎలాంటి విద్యుత్ సమస్య తలెత్తిన టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలని ఆయన కోరారు.

# యమునికి భరణీ నక్షత్ర విశేష పూజలు

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి క్షేత్ర దేవస్థాన అంతర్గతంగా ఉన్న యమ ధర్మరాజు మందిరంలో శని వారం భరణీ నక్షత్ర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడి యమ ధర్మరాజు మందిరం, విశేష ప్రాధాన్యతను సంతరించు కుంది. భారతావని లోనే అరుదుగా, అపురూపంగా, క్షేత్రంలో వెలసిన "యమ ధర్మరాజును దర్శిస్తే", "యమపురి" ఉండబోదని ప్రతీతి. ధర్మపురిలో దక్షిణ వాహినిగా ఉన్న గౌతమి యందు దక్షిణాభిముఖులై, స్నానాలు ఆచరిస్తే నరసింహుని దర్శిస్తే, నరక బాధలు ఉండవని భక్తుల ప్రగాఢ విశ్వాసం. యమ ధర్మరాజును దర్శించే భక్తుల సంఖ్య, నానాటికీ అధికమ వుతున్నది. ఇటీవల సంభవి స్తున్న అనూహ్య ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా, అకాల మృత్యు నివారణకై అధర్వణ వేదంలో పేర్కొనబడిన "ఆయుష్య సూక్తం"



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే భరణి నక్షత్రం, చతుర్దశి తదితర ప్రత్యేక దినాల సంధర్భంగా, అభిషేకం, ఆయుష్య సూక్తం, యమ సూక్త మంత్రం, పురుష సూక్తం, శ్రీసూక్తం, జ్వర హర స్తోత్ర పఠనాలు, రోగ నివారణ సూక్తాలు పూజలు, యమాష్ట కాది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శనివారం యమ ధర్మ రాజుకు విశేష అర్చనలు, పూజాదులు నిర్వహించారు. పవిత్ర గోదావరి నది తీరాన వెలసి ఆస్తిక ప్రపంచానికి వరదాయిగా, భక్తి, ముక్తి ప్రదాయినిగా విరాజిల్లుతున్న హరిహర క్షేత్రమైన ధర్మపురిలోని, సమస్త భారతా వనిలోనే అపురూపంగా వెలసిన, శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాంతర్గతంగా ఉన్న యమ ధర్మరాజు మందిరంలో భాద్రపద మాస అంతర్గత భరణీ నక్షత్రంతో కూడిన సందర్భంగా మహా సంకల్ప యుక్త అభిషేకం, ఆయుష్య సూక్తం, యమసూక్త మంత్రం, పురుష సూక్తం, శ్రీసూక్త పఠనాది ప్రత్యేక పూజాదికాలను, అనంతరం జ్వరహర స్తోత్రము రోగ నివారణ సూక్తములచే పంచామృత అభిషేక యమాష్టక పఠనం, హారతి మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వితరణాది ప్రత్యేక కార్యక్రమాలను దేవస్థానం పక్షాన నిర్వహించారు. దేవస్థానం కార్య నిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, వేద పండి తులు బొజ్జా రమేష్ శర్మ, ధర్మకర్తల మండలి సభ్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నేరెళ్ల వంశీకృష్ణ, ప్రదీప్‌కుమార్, వొద్దిపర్తి కళ్యాణ్ కుమార్ అభిషేకం పురోహి తులు బొజ్జసంతోష్ కుమార్, సంపత్ కుమార్, రాజగోపాల్, సిబ్బంది అర్చకులు మరియు అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు. అకాల మృత్యు బాధ రాహిత్యానికి, దీర్ఘ ఆయువుకై ప్రత్యేకంగా గోత్ర నామములతో ఆయుష్య సూక్త యుక్త పూజలను నిర్వహించారు.

# స్లేట్ హైస్కూల్లో బోనాల పండుగ వేడుకలు

**-ఆకట్టుకున్న పిల్లల వేశాధారణలు**

**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 19 :** జగిత్యాల పట్టణంలోని మిషన్ కాంపౌండ్ లో గల స్లేట్ హైస్కూల్లో శనివారం బోనాల పండుగను యాజమాన్యం అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆశడమాసంలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింభించే విధంగా గ్రామ దేవతలకు బోనాలు సమర్పించి పాడి, పంట, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని




మొక్కుకుంటారు. అందులో భాగంగానే స్లేట్ హైస్కూల్లో విద్యార్థులు, ఉపాధ్యాయినిలు బోనాలను అలంకరించి తలపై పెట్టుకుని గ్రామదేవత లకు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ వేడుకల్లో విద్యార్థిని, విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు యాజమాన్యం ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల దేవతల వేషధారణ, పోతరాజులు, పెద్దపులుల వేషధారణలు చూపరలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దీంతో పాఠశాల ప్రాంగణంలో సాంస్కృతిక సాంప్రదాయ వాతావరణం అలుముకుంది. బోనాల పండుగ భక్తి భావనను విద్యార్థుల్లో కలిగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అలరించిన ఆటపాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ పండగ ద్వారా సాంప్రదాయ విలువలు, తెలంగాణ సంస్కృతి, పూర్వికులు ఆచారాలను గుర్తుకు తెచ్చాయి.

# నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి



**యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (19) :** ప్రజా క్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సీఎంసహాయనిది పేద ప్రజలకు అండగా నిలిచి ఆదుకుంటుందని, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని , విద్య,వైద్యం, వ్యవసాయ , పారిశ్రామిక రంగాలలో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తుందని కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్ అన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన నమాతాబాద్ కృష్ణ కు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్దిదారుని అందజేశారు. ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్, కనుక జగన్ , రాజారాపు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతు చేయించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (19) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని అమ్మకపెట్-మెట్ పల్లి, వెళ్లే మార్గంలో రైల్వే గేట్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జి కింద రోడ్డు బుర దమయం కావడంతో రైల్వే గేట్ పడినప్పుడు వాహనదారులు అండర్ పాస్ బ్రిడ్జి కిందకి వెళ్లే క్రమంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీంతో ఎవరూ ఆ రోడ్డు దుస్థితిని పట్టించుకోకపో వడంతోపాటు, మేడిపల్లి చౌవరస్తాలో పుర్తిగా గుంతలు తగలటంతో శనివారం ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకట్ రెడ్డి రుపాయలు 20 వేలతో రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి కింద, మేడిపల్లి క్రాసింగ్ పైన రోడ్డుపైన మొరం పోయించి డస్టు పోసి డోజర్ తో వాహన దారులకు రహదారి అందు బాటులోకి తెచ్చి వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులను తొలగించారు .కాగ కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు ఎలాల వెంకట్ రెడ్డి నీ అభినందించారు.

## స్లేట్ హైస్కూల్లో బోనాల పండుగ వేడుకలు




**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 19 :** జగిత్యాల పట్టణంలోని మిషన్ కాంపౌండ్‌లో గల స్లేట్ హైస్కూల్లో శనివారం నాడు బోనాల పండుగను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు యాజమాన్యం ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల దేవత వేషధారణ, పోతరాజుల, పెద్దపులుల వేషధారణలు చూపరలను ఆకట్టుకున్నాయి పాఠశాల ప్రాంగణంలో సాంస్కృతిక సాంప్రదాయ వాతావరణం అలుముకుంది. బోనాల పండుగ భక్తి భావనను విద్యార్థుల్లో కలిగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆటపాటలు నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకునే విధంగా ఉన్నాయి. ఈ పండగ ద్వారా సాంప్రదాయ విలువలు పూర్వికులు ఆచారాలను గుర్తుకు తెచ్చే విధంగా ప్రయత్నం చేశారు. ఈ ఘనమైన కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం అభినందించింది.

## కళ్యాణి స్కూల్లో ఘనంగా ముందస్తు తెలంగాణ బోనాల వేడుకలు

**-అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 19 :** బుగ్గారం మండల కేంద్రంలోని కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు తెలంగాణ బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పిల్లలు వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి .ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎండి అబ్దుల్ రహమాన్ ప్రిన్సిపాల్ బిసగొని రవి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలంగాణ బోనాల విశిష్టతను వివరించారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పంజాల తిరుపతి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పలువురు పాల్గొన్నారు.

## పంచాయతీ అడ్వాన్స్ మెంట్ ఇండెక్స్ గూగుల్ మిట్ సమావేశం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (19) :** పంచాయతీ అడ్వాన్స్ మెంట్ ఇండెక్స్ పైన హైదరాబాద్ కమిషనర్ సృజన గూగుల్ మీట్ ద్వారా మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఇబ్రహింపట్నం మండల లోని పలుశాఖల అదికారుల తో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డేటా సమీకరణ, ఎంట్రీ మరియు డిపార్ట్మెంట్ ల వారిగా సంబంధిత సమాచారం సేకరణ లాంటి విషయాలను వివరిస్తూ తగు సూచనలు,సలహాలు అందచేశారు. మండల అధికారుల తో ప్రోపార్మలోనీ అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరప్రసాద్, మండల పంచాయతీ అధికారి రామకృష్ణ రాజు,మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శి లు, కంప్యూటర్ ఆపరేటర్ లు, మహత్మగాంది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బిఐ లైఫ్ బీమా చెక్కు నామినికి అందజేత



**చురకలు విలేఖరి,జగిత్యాల, జూలై, 19 :** ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ జగిత్యాల బ్రాంచి పాలసీదారుడు ,జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలానికి చెందిన బద్ది భీమయ్య అనే వ్యక్తి జగిత్యాల జిల్లా మోతే గ్రామానికి చెందిన ఎస్బిఐ లైఫ్ అడ్వైజర్ బొల్లం అజయ్ కుమార్ వద్ద ఎస్బిఐ లైఫ్ స్మార్ట్ స్వధాన్ ప్లస్, 30లక్షల (ముప్పై లక్షల) టర్మ్ ప్లాన్ తీసుకొని ఉన్నాడు. ఇటీవల పొలం పనులు చేస్తుండగా పొలంలో జరిగిన ప్రమాదం వలన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు.ఎస్బిఐ లైఫ్ జగిత్యాల బ్రాంచ్ వారు బీమా చెల్లింప ు ను తొందరగా జరిపించారు. బీమా చెక్కును బద్ధి భీమయ్య భార్య అయిన బద్ధి పోచమ్మ కు వారి కొడుకు కోడలు బద్ధి సంతోష్,బద్ధి నర్మద సమక్షంలో చెక్కును అందజేయడం జరిగింది. భీమయ్య కుటుంబానికి ఎస్బిఐ లైఫ్ వారు ఆర్థికంగా రక్షణగా నిలిచారు కార్యక్రమంలో ఎస్బిఐ లైఫ్ డి.ఎస్.ఎం మూల అనిల్, టెరిటరీ మేనేజర్ భారతం రాజేష్ కుమార్,ఆర్థిక సలహాదారులు బొల్లం అజయ్ కుమార్ గ్రామం మోతే ,బిల్ల స్వామి గ్రామం భీమారం, నవీన్ గ్రామం రేచపెల్లి ,మరియు ఇతర సలహాదారులు తదితరులు పాల్గొన్నారు.

**లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతీ వ్యక్తి జీవితానికి తప్పనిసరి**

లైఫ్ ఇన్సూరెన్స్ అనేది ప్రతి వ్యక్తి జీవితంలో నిత్య అవసరంగా జీవితంలో తప్పనిసరిగా చేసుకోవలసిన అంశం కుటుంబంలోని ఒక వ్యక్తి మరణించిన ట్లయితే ఆ కుటుంబానికి తీరని లోటు అయినప్పటికీ వ్యక్తి తీసుకున్న ముందు చూపు ఆలోచన విధి విధానం వల్ల ఆ కుటుంబానికి ఆర్థికంగా రక్షణ కల్పించేదే ఇన్సూరెన్స్. ఆ కుటుంబానికి ఆర్థికంగా రక్షణతో పాటు ఆర్థిక పరమైన బరోసా కూడా ఉంటుంది .ఇది అందరూ తెలుసుకోవలసిన ముఖ్యమైన విషయం అలాగే ప్రతి వ్యక్తి ఇన్సూరెన్స్ చేసుకోవడం వారి యొక్క విధి విధానంగా మార్చుకోవాలి.

# వృద్ధుల ఫిర్యాదులపై విచారణలు



**చురకలు విలేకరి,జగిత్యాల,జులై 19 :** వయో వృద్ధులను నిరాదరిస్తున్న కుమారులపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్‌కు వివిధ గ్రామాల వృద్ధులు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు ఆర్డీవో అదేశాల మేరకు శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఏ.ఓ.రవికాంత్ విచారణలు నిర్వహిం చారు.గొల్లపల్లి మండలం వెంగళాపూర్ గ్రామానికి చెందిన సింగం లక్ష్మీ,అదే మండలంకు చెందిన నందిపల్లె గ్రామానికి చెందిన పుప్పాల రామవ్వ, జగిత్యాల పట్టణములోని వంజరివాడకు చెందిన తుదుగేని శారద,మంచినీళ్ల బావివాడకు చెందిన రాయిల్ల మల్లయ్య ల తదితర,వివిధ మండలాల గ్రామాల ఫిర్యాదు దారుల కుమారులను, కూతుర్ల ను,కోడళ్లను,అల్లుళ్ళను , మనుమలను, మనుమ రాళ్లను విచారించారు. విచారణలకు ముందుగా వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారి కుమారులకు,కోడళ్లకు, కూతుర్లకు,అల్లుళ్ళకు 2007 సంరక్షణ చట్టం,నియమావళి 2011,సెక్షన్ 24 పై సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేశారు.ఆ తల్లిదండ్రుల పక్షాన సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వాదనలు వినిపిస్తూ వారికి వృద్ధుల సంరక్షణ చట్టం కింద న్యాయం చేయాలని కోరారు. జగిత్యాల మండలం ధర్మారం గ్రామానికి చెందిన దండిగే లక్ష్మీ అనే వృద్ధ తల్లిని,తండ్రి బాలమల్లు ను పోషించకుండా కొడుతూ,చంపుతనని బెదిరింపులకి గురిచేస్తున్న వారి పెద్ద కొడుకు పై జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో సెక్షన్ 24 ప్రకారము ఎఫ్.ఐ.ఆర్.నెంబర్.340/2024 తేదీ.29-7-2024 ద్వారా క్రిమినల్ కేసు నమోదు అయిందని,అలాగే జగిత్యాల ,కోరుట్ల,మెట్ పల్లి డివిజన్లలో కుమారులకు6 మాసాల జైలు శిక్షతో పాటు జరిమాన ఆర్డీవో లు విధించిన విషయాన్ని వివరిస్తూ హరి ఆశోక్ కుమార్ ఆ కొడుకులకు,కోడళ్లకు,కూతుర్లకు,మనువ ు లకు కౌన్సి లింగ్ నిర్వహించారు. విచారణకు హాజరు కాని వారిపై చట్టపర చర్యలు ఉంటాయని ఏ.ఓ.రవికాంత్ హెచ్చరించారు. .ఈ విచారణలో తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, వృద్ధుల సంరక్షణ విభాగం సహాయకురాలు పద్మజ ,తదితరులున్నారు.

# దంత సంరక్షణతో సంపూర్ణ ఆరోగ్యం

**-ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ**
**-కండ్లపల్లి పాఠశాలలో దంత సంరక్షణపై అవగాహన సదస్సు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 19 :** సంపూర్ణ ఆరోగ్యం కోసం దంత సంరక్షణకు పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలని పాటించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎలగందుల రమణ తెలిపారు.ఎల్ జి రాం హెల్త్ కేర్, వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ సౌజన్యంతో శనివారం జగిత్యాల మండలంలోని కండ్లపల్లి మోడల్ స్కూల్ లోని విద్యార్థులకు దంతాలపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ ఎల్ జి రామ్ హెల్త్ కేర్ సొసైటీ ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు.నిరుపేదల కోసం ఉచిత వైద్యం అందించాలని ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, దానికి అనుగుణంగా నేడు పిల్లలకు, విద్యార్థులకు ఆరోగ్యం పైన దృష్టి పెంచుకోవాలని సదుద్దేశంతో ఆరోగ్య వంతమైన దంతాలు మీద అవగాహనపై దంత వైద్య నిపుణులతో అవగాహన సదస్సు కార్యక్రమంను ఏర్పాటు చేయ డం జరిగిందని రమణ వెల్లడించారు. ఉపాధ్యాయులు విద్యను ఏ విధంగా అందిస్తారో అలాగే వైద్యులు కూడా మన ఆరోగ్య జీవన శైలిని జీవన విధాన్ని మార్చుకునేది కూడా వైద్యులు తెలియజేస్తార న్నారు.మానవ శరీరంలో అతి ముఖ్యమైనవి దంతాలు,కళ్ల అని వాటిని సున్నితంగా జాగ్రత్తగా పరిరక్షిం చుకుంటూ ఆరోగ్యంగా ఉండే విధంగా పాటించాలన్నారు.విద్యార్థులు ఉదయం లేవగానే చక్కగా బ్రష్ చేసుకుని పద్ధతిగా దంతాలను శుభ్రపరచు కోవాలని దంతాలు సరైన పద్ధతిలో శు భ్రపరచుకోకపోతే ఆరోగ్య సమస్యలు ఎదురైతాయన్నారు.వాటిపై అవగాహన కార్యక్రమం డెంటల్ డాక్టర్‌తో నిర్వ హించారు.800మంది విద్యార్థిని విద్యార్థులకు టూత్ బ్రశ్,పేస్టు,టంగ్ క్లీనర్ లను పంపిణీ చేశారు.డాక్టర్లు ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసుకొని పిల్లలందరికీ దంతాల సమస్యల గురించి స్క్రీనింగ్ చేస్తూ వాటికనుగుణంగా ఉచితంగా మందులు అందించారు.పిల్లలందరూ దంత సమస్యలు రాకుండా దంతాలు ఏ విధంగా కాపాడుకోవాలని డాక్టర్లు విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో డి ఈ ఓ రాము, యం ఈ ఓ గాయత్రి, సివిల్ హాస్పిటల్ ఆర్ యం ఓ సుమన్ మోహన్ రావు, శ్రీపతి , సెక్రోటోరియల్ అధికారి రాజేశ్, ప్రిన్సిపల్ సరితదేవి,వైస్ ప్రిన్సిపాల్ నాగేష్ ఉపాధ్యాయులు, డాక్టర్లు యస్.కల్యాణ్ కుమార్, టి.అమిత రెడ్డి ఎల్ .వై జయంతి, యన్.లావణ్య, ఎల్ మణికంఠ, ఎల్ శ్రీనివాస్, ఎల్ కార్తికేయ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ గట్టు సతీశ్, ప్రధాన కార్యదర్శి ఆయిల్నేని సాగర్ రావు, కండ్లపెల్లి మాజీ సర్పంచ్ చందా శేఖర్ రావు,వొళ్ళెం మల్లేశం, వొళ్యాల గంగాధర్,దయ్యాల మల్లారెడ్డి కోరుకంటి రాము,కుడిక్యాల సర్వేశ్వర్,గంగిపెల్లి వేణు మాధవ్, కునమల్ల రాజం,గంగిపెల్లి శేకర్, పెండం గంగాధర్ పాల్గొన్నారు.

## పూసల కులస్తుల స్మశాన వాటిక పరిశీలించిన జువ్వాడి



**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి ,జూలై 19 :** పట్టణ పూసల కులస్తుల విన్నపాన్ని పరిశీలించి ఈరోజు ఉదయం 11వ వార్డులో గల పూసల కులస్తుల స్మశాన వాటిక స్థలాన్ని మరియు రాకపోకలకు గల ఇబ్బందులను స్వయంగా కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింహారావు పరిశీలించి మున్సిపల్ కమిషనర్ మరియు డి ఈ లను ఆదేశించి తగు చర్యలు తీసుకొని స్మశాన వాటికకు రోడ్డు నిర్మాణం చేయాలని ఆదేశించి నారు ఇట్టి కార్యక్రమంలో 11 వార్డు ఇంచార్జ్ కొమిరెడ్డి లింగారెడ్డి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం 70 మంది పూసల సంఘం సభ్యులు మరియు అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు , నియోజకవర్గ ఇన్చార్జ్ తో పాటు మాజీ ఎంపీటీసీ సుంకేట ఆనంద్ మెట్పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి కుస్తాపూర్ సర్పంచ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అద్దె బస్సుల యజమానుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం



**చురకలు విలేఖరి,జగిత్యాల జులై 19 :** టీజీఎస్ఆర్టిసి జగిత్యాల డిపో అద్దె బస్సుల యజమానుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు.అద్దె బస్సుల యజమానుల సంఘం జగిత్యాల డిపో అధ్యక్షులుగా మంత్రి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా చుక్క వేణుగోపాల్, ఉపాధ్యక్షులుగా శీలం సంతోష్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా కాసం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా వాల్గొండ సురేష్, గౌరవ అధ్యక్షులుగా సాగి రామారావు, గిరి వెంకటరమణ, కార్యవర్గ సభ్యులుగా ముకుంద కొమురయ్య, రాచకొండ కుమారస్వామి, వేముల మహేష్, మాదాడి రాజ రాకేష్ రావు, కొలగాని మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జగిత్యాలలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ కలసి నూతనకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మోడల్ స్కూల్‌లో ఘనంగా బోనాల వేడుకలు



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జులై 19 :** తెలంగాణ సంస్కృతిలో భాగమై, తెలంగాణ పండగలలో ఒకటైన బోనాల పండుగను పురస్కరించుకొని, స్థానిక గొల్లపల్లి మోడల్ స్కూల్ లో ప్రిన్సిపల్ సుంకరి రవి ఆధ్వర్యంలో తెలంగాణ బోనాల పండుగను నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలను రంగులతో ముస్తాబు చేశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినీలు భక్తిశ్రద్ధలతో బోనాలను వండి ఊరేగింపుగా స్థానిక పోచమ్మ ఆలయం వద్ద అమ్మవారికి బోనాలను, నైవేద్యాలను, మొక్కులను సమర్పించారు.కోలాటాలు,పోతరాజు వేషాలు, పులి వేషాలు,వారి అద్భుతమైన విన్యాసాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుంకరి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగను తమ పాఠశాలలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని,దీని ద్వారా విద్యార్థులకు తెలంగాణ కళలు,సంస్కృతి సామాజిక సంబంధాలు,నాయకత్వ లక్షణాలు, బృంద చర్చలు,మొదల అంశాలపైన ప్రత్యక్ష అనుభవం కలుగుతుందని,ఇవి విద్యార్థి మూర్తిమత్వం అభివృద్ధి చెందడానికి ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో మౌళిక వసతులు కల్పించాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 19 :** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల గోవర్ధన్ డిమాండ్ చేశారు. శనివారం ధర్మపురి మండలం లో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వం నమోదు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెరగడం మంచి పరిణామం అని దానికి తగ్గట్టుగా మౌళిక వసతులు కల్పించాలని, అవసరమైన చోట విద్యార్థులు ఉపాధ్యాయ నిష్పత్తి కి అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని, ఉద్యోగ ఉపాధ్యాయు లకు పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేస్తూ, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అందరికి బదిలీ అవకాశం ఇస్తూ అన్ని క్యాడర్లలో ప్రమోషన్లు ఇస్తూ ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రం లోని ప్రతి ప్రాథమిక పాఠశాలకు, తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠశాలలకు పి.ఎస్.హెచ్.ఎం. పోస్టులను మంజూరు చేసి, డీఈడీతో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని అన్నారు. సిపిఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మాడల్ స్కూల్ ఉపాధ్యాయులకు. 010 ద్వారా వేతనాలు చెల్లించాలి. కేజీబీవీ యూఆర్ఎస్ ఉపాధ్యాయులు, సిబ్బందికి కనీసం మూలవేతనం చెల్లించాలని, మహిళా ఉపాధ్యాయుల మాదిరిగా 27 సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను అందరిని రెగ్యులర్ చేసి అందరికీ మినిమం టైం స్కేల్స్ ను వర్తింపజేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలలను స్వాధీనం చేసుకొని జీరో వన్ జీరో ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు మరియు పెండింగ్ లో ఉన్న స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయు లకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు కూరగాయల చంద్రశేఖర్, మండల బాధ్యులు ఆసం శ్రీనివాస్, భూక్య సురేష్, మంతెన కౌశిక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రపై విద్యార్థులు పట్టు సాధించాలి



**చురకలు విలేకరి, రాయికల్, జులై 19 :** తెలంగాణ చరిత్రపై విద్యార్థులు పట్టు సాధించాలని ప్రధానోపాధ్యాయులు ముక్కెర శేఖర్ అన్నారు. శనివారం రాయికల్ మండలంలోని మూట పెల్లి ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బోనాలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బోనాలు తెలంగాణ సాంస్కృతిక వారసత్వంలో ప్రధాన భాగం అని, దీనిని సూరటి అప్పయ్య మధ్య ప్రదేశ్ లోని ఉజ్జయిని కి బదిలీ వెళ్లినప్పుడు హైదరాబాద్ లో ప్లేగు మహమ్మారి విజ్రూంభించడంతో వేలాది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని దీనితో అప్పయ ఉజ్జయిని అమ్మవారిని ప్లేగు వ్యాధి తగ్గితే ఆలయాన్ని నిర్మిస్తానని వేడుకొని నిర్మించాడని విద్యార్థులకు వివరించారు. ఊరి అమ్మవారు అయినా ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ, పోలేరమ్మ బోనం సమర్పించి తెలంగాణ సంస్కృతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు నాయక్, సుజాత, రాజకిరణ్, చందు, జాన్, అంజూమ్ బేగం, లక్ష్మణ్, లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో గోరింటాకు,బోనాల సంబురాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 19 :** రామగిరి మండలం కల్వచర్ల లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో అషాడ మాస గోరింటాకు మరియు బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు విద్యార్థినిలు అందరూ గోరింటాకు తో హాజరైనారు. అధిక మంది విద్యార్థిని, విద్యార్థులు అమ్మవారి వేషధారణలో మరియు పోతురాజు వేషాలలో వచ్చి కార్యక్రమమునకు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులలో బోనాలతో హాజరైనారు. దాదాపు 200 మంది విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులచే స్థానిక తెలంగాణ చౌరస్తా నుండి మార్కెట్ రోడ్ వరకు 100 బోనాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యా యులు బర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మన తెలుగు వారి ప్రతి పండుగ యొక్క సంస్కృతి, సంప్రదాయాల గురించి పిల్లలకు తెలుపుతూ ఇప్పుడు ఇక ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని, మన సంస్కృతి, సంప్రదాయాలు కపాడే విధంగా ఈ లాంటి కార్యక్రమాలు చేయడంలో మన కృష్ణవేణి ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### పాఠశాల విద్యాశాఖ ఫోరమ్

## నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 19 :** పాఠశాల విద్యాశాఖ ఫోరమ్ నాన్ గేజిటెడ్ ఉద్యోగుల జగిత్యాల జిల్లా కార్యవర్గం ఎన్నికను శనివారం నిర్వ హించారు. ఈ ఎన్నికల్లో ముఖ్యఅతిథిగా టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి, కార్యదర్శి అమరేందర్ రెడ్డి మరియు జిల్లా విద్య శాఖధికారి కె.రాము హాజరయ్యారు. ఎన్నికల అధికారిగా పాఠశాల విద్యా శాఖ ఫోరమ్ రాష్ట్ర కోశాధికారి పవన్ బాబు, కార్యదర్శి ఫకృద్దీన్ అహ్మద్ గార్లు వ్యవహరించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఉద్యోగుల సమస్యలన్నీ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేనిల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు టీఎన్జీవో సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల విద్యాశాఖ నూతన జిల్లా అధ్యక్షులు గా సుగుణాకర్, కార్యదర్శిగా చంద్రశేఖర్, కోశాధికారిగా మల్లేశం, ఉపాధ్యక్షులు గా వంశీకృష్ణ, విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ గా రుక్మిణి, పబ్లిసిటీ సెక్రటరీ గా సందీప్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అనిఫ్ అలీ, కార్యవర్గ సభ్యులుగా సింధూజ, సుజాత, ఎన్నికనయ్యారు. ఈ కార్యక్ర మంలో టీఎన్జీవో కోశాధికారి సాహెద్ బాబు, పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు ఆనంద రావు, అమర్నాథ్ రెడ్డి, విద్యాశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేత



**చురకలు విలేకరి, బీర్పూర్ జులై 19 :**

బీరుపూర్ మండల్ కమ్మునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారు లకు మంజూరు పత్రాలు మాజి మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రేడ్డి అదేశాల మేరకు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇంద్రమ్మ. కమిటీ సభ్యులు తోట. శ్రీనివాస్. బందెల నారాయణ. చిత్తారి. కవిత మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 19 :** జగిత్యాల నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్దిదారులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను శనివారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆడప ఎల్లారెడ్డికి రూ.60వేల. జుంబర్తి రమేష్ కు రూ.6500, దోసారపు సాయికుమార్కు రూ.9 వేల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రత్నాకర్రావు, ఆనందావు, వోల్లెం మల్లేశం, కోరుకంటి రాము. గాజుల శ్రీనివాస్, చెట్టె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు ప్రొసిడింగ్ల పంపిణీ



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 19 :** జగిత్యాల రూరల్ మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్దిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలను శనివారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ల మంజూరుకు కృషి చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోట్టవత్తిని గంగారాం, తాటికొండ శ్రీనివాస్, తిరుపతి, రాజన్న, రామచంద్రం, మల్లయ్య, ప్రవీణ్, అనిల్, కమిటి సభ్యులు శ్రీనివాస్, మోహన్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తుంగూరు వాసికి డాక్టరేట్



**చురకలు విలేకరి, బీర్పూర్, జులై 19 :** బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామానికి చెందిన దోసారపు విజయకుమార్ తెలంగాణ యూనివర్సిటి నుండి ఇటీవలే నిర్వహించిన స్నాతోకత్సవ వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ స్వీకరించారు. ప్రొఫెసర్ వాసం చంద్రశేఖర్ మార్గదర్శకత్వంలో బయోమాస్ ఆధారిత ప్లాట్ ఫాం అణువులను విలువ కలిగిన ఉత్పత్తులుగా మార్చే ప్రక్రియకు ప్రభావంతమైన హెటరో జీనియస్ కటాలిస్టుల రూపకల్పనపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా దోసారపు విజయకుమార్ డాక్టరేట్ స్వీకరించడం పట్ల పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఫిష్ వెంకట్ మృతి తీరని లోటు

**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జులై 19 :** తెలుగు సినీ ప్రేక్షకులను తన ప్రత్యేకమైన హాస్య శైలి తో అలరించిన ప్రముఖ నటుడు ఫిష్ వెంకట్ మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఫిషరీస్ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు కంతి హరికుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం మెట్ పల్లి లోని స్థానిక విలేకరులతో మాట్లాడిన ఆయన తమ గంగపుత్ర సామాజిక వర్గానికి చెందిన ఫిష్ వెంకట్ సినీ రంగంలోకి రాకముందు చేపల వృత్తిపై ఆధారపడి జీవించేవారని, దివంగత నటుడు శ్రీహరి ప్రోత్బలంతో సిని రంగంలో ప్రవేశించిన ఆయన.. అనంతరం సినిమాల్లో అంచలంచెలుగా ఎదిగి తనదైన కామెడీ, టైమింగ్, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల మనసు దోచుకున్నారన్నారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు శాంతిని, మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.

# ఆన్ లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జులై 19 :** ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి అని షీ టీం ఇన్చార్జి స్నేహలత అన్నారు.రామగుండం సి.పి ఆదేశాల మేరకు,షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో పెద్దపెల్లి మండలం పెద్దకల్వల గ్రామం లోని నోబెల్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ మరియు కరస్పండెంట్ మోహన్ రాజా ,హెడ్ మాస్టర్ ప్రణీత మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# వర్షపు వరదనీటి తాకిడికి కూలిపోయిన కల్వర్టు

**-ఇనుప సలాకా ఒక్క ముక్క కూడా లేదు**
**-నాణ్యత లేకనే కూలిపోయింది**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జులై 19 :** ఎల్లారెడ్డి పిట్ట మండల కేంద్రం నుండి కిషన్‌దాస్ పేట మీదుగా కోరుట్లపేట గ్రామానికి వెళ్లే దారిలోని పెద్ద వాగుపై బిఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో నిర్మించిన కల్వర్టు శుక్ర వారం రాత్రి కురిసిన భారీ వర్షపు వరద తాకిడికి కూలి పోయింది,నాణ్యత లేకనే కూలి పోయిందని గ్రామస్తులు వివిధ పార్టీల నాయకులు అంటున్నారు. కల్వర్టు ప్రక్కన కూలిపోయి ఉన్న సిమెంట్ బిల్లలను పరిశీలిస్తే ఇనుప సలాకా ఒక్క ముక్క కూడా అక్కడ లబించలేదు నాణ్యతలేకనే కూలి పోయిందని పలువురు భావిస్తున్నారు. మండల కేంద్రం మీదుగా కిషన్‌దాస్ పేట నుండి కోరుట్లపేట వరకు నిత్యం వాహన రాకపోకలేకాకుండా వ్యవసాయదారులు ఈ రోడ్డు గుండా బాగానే వెళుతుంటారు.కొంత బాగం కూలిపోవటం వలన రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడనున్నాయి.వెంటనే సంబందించిన అదికారులు కూలి పోయిన కల్వర్టు పనులను గతిన నాణ్యత ప్రమాణాలతో అధికారుల పర్యవేక్షణలో పూర్తి చేయించాలని గ్రామస్తులు రైతులు కోరుతున్నారు.



# సంకల్పం, ఆత్మవిశ్వాసంతో మహిళలు ముందుకు సాగాలి

**-కరీంనగర్ జిల్లా మహిళా శక్తికి నిదర్శనం కావాలి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జులై 19 :** ప్రభుత్వం మహిళల కోసం ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సంకల్పం, ఆత్మవిశ్వాసంతో ముందుకెళుతూ ఆర్థిక సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా ఆధ్వర్యంలో కళా భారతిలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టబడి ఉందని అన్నారు. ఆ దిశగా మహిళలకు ఉపాధి మార్గం చూపడంలో జిల్లా ముందు వరుసలో నిలుస్తోందని తెలిపారు. గతంలో స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో 42 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు మాత్రమే ఉండగా గత యాసంగిలో 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విషయాన్ని గుర్తు చేశారు. 342 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనను గ్రూపు సభ్యులకు అప్పగించి తద్వారా వారు కోటి యాభై లక్షల రూపాయల ఆదాయం పొందేలా చేశామని వివరించారు.మహిళాశక్తి క్యాంటీన్లు విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.త్వరలో పెట్రోల్ బంక్,సోలార్ విద్యుత్ వంటి వ్యాపారాలు మహిళలకు అప్పగిస్తామని అన్నారు. ప్రభుత్వం మహిళా అభివృద్ధికి కట్టుబడి ఉందని, రేషన్ కార్డుల జారీ ప్రక్రియలో ఎక్కువమంది మహిళలే లబ్ధి పొందాలని వివరించారు.సుమారు 78 వేల కొత్త రేషన్ కార్డులు జిల్లాలో మంజూరు చేస్తున్నామని అన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలు ఇవ్వడం లోనూ,లోన్ రికవరీ లోను జిల్లా ముందంజలో ఉందని అన్నారు.స్వయం సహాయక సంఘాల సభ్యులు ఓపెన్ స్కూల్‌లో చేరాలని,పదవ తరగతి, ఇంటర్ పూర్తి చేయాలని కోరారు. మహిళల కోసం జిల్లాలో ప్రవేశపెట్టిన శుక్రవారం సభకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని, ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు సంబంధించిన అన్ని మందులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా లభిస్తాయని అన్నారు.గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని,తద్వారా కుటుంబం అభివృద్ధి చెందాలనేది ఈ ప్రభుత్వ సంకల్పంగా చెప్పారు. అందుచేతనే మహాలక్ష్మి, గృహ జ్యోతి, ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు, ఆర్టీసీ అద్దె బస్సులు, సోలార్ పవర్, ప్లాంట్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వంటి ఎన్నో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం తీసుకువచ్చిందని అన్నారు.అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ మహిళల పాత్ర చాలా కీలకమైనదని తెలిపారు.భవిష్యత్తు అభివృద్ధికి మహిళలు కీలకంగా వ్యవహరించనున్నారని అన్నారు.ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తూ దేశం గర్వించేలా ఎదగాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఒక్క కరీంనగర్ అర్బన్‌లోనే సుమారు 40 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు అందజేశామని అన్నారు.అందరూ ఒకే రకమైన యూనిట్లు కాకుండా ప్రజా అవసరాలను బట్టి రకరకాల వ్యాపారాలను ప్రారంభించి తద్వారా అభివృద్ధి సాధించాలని అన్నారు. మున్సి పల్ కార్పొరేషన్ నుండి శానిటేషన్ వర్కర్లకు కావలసిన యూనిఫామ్ కుట్టిచ్చే బాధ్యతలు కూడా స్వయం సహాయ సంఘాలకు ఇస్తున్నామని అన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలు, లోన్ బీమా, ఆర్టీసీ అద్దె బస్సుల నుండి వచ్చిన ఆదాయం, యూనిఫామ్ కుట్టు చార్జీలు సంబంధించిన చెక్కులను అందజేశారు. బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకుని అత్యుత్తమ లాభాలు గడిచిన 12 మంది సభ్యులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ వేణుమాధవ్, డి ఆర్ డి ఓ శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



# గోరింటాకుతో శరీరంలోని వేడిని తగ్గిస్తుంది



**చురకలు విలేకరి, రాయికల్, జులై 19 :** ఆషాడ మాసంలో చేతులకు గోరింటాకు పెట్టుకోవడం వల్ల శరీరంలోని వేడి తగ్గుతుందని మాజీ సర్పంచ్ పాదం లత అన్నారు.శనివారం రాయికల్ మండలంలోని బోర్నపల్లి గ్రామంలో మహిళలు గోరింటాకు సంబరాలు నిర్వహించారు.ఎన్నో ఔషధ గుణాలున్న గోరింటాకు ఈ ఆషాడ మాసంలో పెట్టుకోవడం వల్ల శరీరంలోని వేడి తగ్గడంతో పాటు చేతులకు ఆనందాన్ని తీసుకు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యం



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 19 :** విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యమని జగిత్యాల ఎన్పిడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం అన్నారు. ధర్మపురి మండల పరిధిలోని 33/11 కేవీ ఉపకేంద్రంలో విద్యుత్ శాఖ సిబ్బందితో సూపరిండెంట్ ఇంజనీర్ సుదర్శనం శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాల జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రతి విద్యుత్ సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరైనప్పుడు హెల్మెట్, ఎర్త్ రాడు, హ్యాండ్ గ్లౌస్ ఉపయోగించాలని మరియు విద్యుత్ ప్రమాదాల పట్ల ఎప్పటికప్పుడు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,ఎల్లప్పుడూ రైతులకు, వినియోగదారులకు అందుబాటులో ఉండాలని, వారి సమస్యలు తెలుసుకొని సత్వరమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఈ టెక్నికల్ గంగారం,ధర్మపురి ఏడిఈ సింధూర్ శర్మ ,ధర్మపురి ఏఈ రవి నాయక్ ,సబ్ ఇంజనీర్లు మల్లేశం, రాజగోపాల్ విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో ఘనంగా బోనాల సంబరాలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 19 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం శ్రీ చైతన్య పాఠశాలలో ఆషాడ మాసం పురస్కరించుకొని నిర్వహించే బోనాల పండుగను శనివారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పాఠ శాల విద్యార్థులచే అమ్మవారు, పులి,పోతురాజులు,బోనాలు ఎత్తుకున్న చిన్నారుల వేషాదార ణలు చూపరులనుఅకట్టుకున్నా యి. విద్యార్థులను పాఠశాల ప్రాంగణం నుంచి పోచమ్మ గుడి వరకుబోనాలు,డప్పుచప్పుల్లతో బారి ర్యాలీ నిర్వహించి స్థానిక పోచమ్మ గుడి వద్ద మొక్కులు చెల్లించారు. చిన్నారులు నృత్యా లతో అలరించారు. పాఠశాల ప్రాంగణంలో చిన్నారి విద్యార్థు లతో అమ్మవారి గొప్పతనం గురించి ప్రదర్శించిన నాటిక పలువురిని ఆకాట్టుకుంది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సతీష్, స్రవంతి, రాజేష్, వైస్ ప్రిన్సిపల్ జ్యోతి, శ్రావణి,వనజ, రజిత, కళ్యాణి, సంధ్య, ఆండాళ్, మల్లేశ్వరి, అంజలి, మంజు భార్గవి, అనుష, సాహితీ, సమత, మమత, శిరీష, కార్తిక, స్వప్న, సువర్ణ, శిరీష, మానస, వనిత విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాణ్యత లేకనే పెద్దవాగు కల్వర్టు కూలిపోయింది

**-బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఊపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 19 :** ఎల్లారెడ్డి పిట్ట మండల కేంద్రం నుండి కిషన్ దాస్ పేట మీదుగా కోరుట్లపేట గ్రామానికి వెళ్లే దారిలోని పెద్ద వాగుపై బిఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో నిర్మించిన కల్వర్టు శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షపు వరద తాకిడికి నాణ్యత లేకనే కూలిపోయిందని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఊపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ లు ఆరోపించారు.కూలిపోయిన కిషన్ దాస్ పేట పెద్ద వాగు కల్వర్టు వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కూలిపోయి పగిలి పోయిఉన్న సిమెంట్ బిల్లలను పరిశీలి స్తేఇనుప సలాకా ఒక్క ముక్క కూడా అక్కడ లబించలేదని కమిషన్లకు కక్కుర్తి పడి నాణ్యతగా చేయకపోవడం వల్లే కల్వర్టులో కొంతభాగం కూలిపోయిందన్నారు.ఇక్కడ మొదలుకొని రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ కూలిపోయే పరిస్థితిలోనే ఉన్నాయని బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కెసిఆర్, కెటిఆర్ హారిస్‌రావు,కవిత మాత్రం ప్రజాధనం వేలకోట్లు దోసుకొని దాసుకున్నారన్నారు.మాజీ జెడ్పిటిసి లక్ష్మణరావు కోట్లాది రూపాయల ప్రజా ధనంతో మిడిల్ మానేరు నుంచి ఎగువ మానేరు వరకు నిర్మించిన చెక్ డ్యాములు పొంగిపోరల కుండా కిందినుండి వాటర్ వెళ్లి పోతుండగా మరికొన్ని కొట్టుకపోయాయని అన్నారు.బండలింగంపల్లి మానేర్ వాగు బ్రిడ్జి నిర్మించిన కంట్రాక్టర్ మానేరు వాగులో నిర్మించిన చెక్ డ్యామ్‌లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,మాజీ జడ్పిటీసీ.సభ్యులు చీటి లక్ష్మన్‌రావులతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్,మాజీమంత్రి కెటిఆర్ చిత్ర పటాలతో పాటు వారు కూడా స్నానాలు ఆచరించటం సంబరాలు చేసుకోవడం ఏవరిని ఉద్ధరించడానికి అని వారు ప్రశ్నించారు.సంబందించిన అదికారులతో పెద్ద వాగు కల్వర్టు గురించి మాట్లాడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అబివృద్ధి సంక్షేమ పథకాల పట్ల అన్ని వర్గాల ప్రజలు రైతులు సంతోషంగా సంతృప్తి కరంగా ఉంటే కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రం అదికారం కోల్పోయి మతిభ్రమించి మాట్లాడుతున్నారని దాన్ని ప్రజలు గమనిస్తున్నారని వారు అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో ఏం సి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి రేవంత్ రెడ్డి మిత్రమండలి అధ్యక్షులు గూడ విజయ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి, నంది కిషన్, గంట బుచ్చాగౌడు,పందిల్ల శ్రీనివాస్ గౌడ్, రామచంద్రనాయక్, పాల్గొన్నారు,

# డీఎస్పీ మహేష్ అంత్యక్రియల్లో పాల్గొన్న సీపీ గౌస్ ఆలం

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 19 :** గుండెపోటుతో శుక్రవారం మరణించిన డీఎస్పీ మహేష్ అంత్య క్రియలు శనివారం కరీంనగర్‌లోని సప్తగిరి కాలనీ స్మశానవాటికలో జరి గాయి. ఈ అంత్యక్రియల్లో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పాల్గొని, డీఎస్పీ మహేష్ పార్థివ దేహంపై పూలమాల వేసి ఘన నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ,డీఎస్పీ మహేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.డీఎస్పీ మహేష్ సేవలను కొనియాడారు. కమిషనర్‌తో పాటు అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకట రమణ, అడిషనల్ డీసీపీ ఏఆర్ భీం రావుతో పాటు కమిష నరేట్‌కు చెందిన పలువురు పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది డీఎస్పీ మహేష్ భౌతిక కాయానికి నివాళు లర్పించారు.ఈ కార్యక్ర మంలో డీఎస్పీ



మహేష్ కుటుంబ సభ్యులు, బంధువులు,స్నేహితులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులను గుర్తించడం హర్షనీయం

**-రాష్ట్ర పరిశ్రమల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 19 :** 10వ వంతులను గుర్తించి వారికి వారికి తగిన వాదు ఇవ్వడం హర్షనీయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేకం స్వామి అన్నారు.హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 2024 ప్రతిభా పురస్కారాల ప్రధానో త్సవం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "తెలుగు భాషా వికాసం, సాంస్కృతిక పరిరక్షణకు విశ్వవిద్యాలయం చేస్తున్న కృషి ప్రశంసనీయమైనది. యువత ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో అవసరం" అని పేర్కొన్నారు. అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన 12 మంది ప్రతిభా వంతులకు పురస్కారాలు అందజేసి, వారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉప కులపతి,అధ్యాపక వర్గం,ప్రముఖ సాహితీవేత్తలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుని పరామర్శించిన దళిత నాయకులు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 19 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు,కొంకటి లక్ష్మీనారాయణ ని దళిత నాయకులు పరామర్శించారు. మోకాలికి ఆపరేషన్ అయి చికిత్స పొందుతున్న,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఇతర దళిత సంఘాల నాయకులు హైదరాబాదులో కలిసి పరామర్శించారు, ఇటీవల నిమ్స్ హాస్పటల్లో మోకాలికి ఆపరేషన్ జరగడంతో గత 20 రోజులుగా వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుర్మపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య , ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు , ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు లింగమల్ల శంకరయ్య ,



ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ గూళ్ళ రాజు కొంకటి లక్ష్మీనారాయణ ని, కలిసి పరామర్శించి, త్వరగా కోలుకోవాలని కోరారు.

## జిల్లా ఉత్తమ ఈఎంటీ మానస



**చురకలు విలేకరి, జగిత్యాల,జులై 19 :** 108 ఎమర్జెన్సీ ఈ అంబులెన్స్ లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న అంకతి మానస శ్రవణ్ 2024-2025 కు గాను జిల్లా ఉత్తమ ఇఎంటిగా, స్టార్ ఈఎంటిగా అవార్డు సాధించారు. శనివారం పిఎం జనార్ధన్, కుమారస్వామి ఇతర సిబ్బంది స్టార్ ఈఎంటిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అవార్డు కాపీ పంద్రాగస్టు రోజు కలెక్టర్ చేతుల మీదుగా అందుకోనున్నారు.

## ఘనంగా బోనాల పండుగ వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక జూలై 19 :** వీణవంక మండల పరిధిలోని వల్భాపూర్ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా బోనాల పండుగను వేడుకలను జరుపుకున్నారు.పాఠశాల విద్యార్థులు, అంగన్వాడి సెంటర్ పిల్లలు పోతరాజు, ఎల్లమ్మ పాత్రలో నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. వచ్చేవిద్య సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో ఇదే సమయంలో 50 మంది పిల్లలతో కళకళలాడుతూ బోనాల పండుగ జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజన్న, ఉపాధ్యాయులు జగన్మోహన్ రెడ్డి,అరుణ దేవి, జ్యోతి, అంగన్వాడి టీచర్లు వాణిశ్రీ, శ్యామల, ఆయాలు విజయ, సరోజన, తదితరులు పాల్గొన్నారు.

## 2,50,000 మంజూరి చేయించిన శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 19 :** చికిత్స కోసం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు రెండు లక్షల 50 వేల ఎల్ వో సి ని మంజూరు చేయించారు. రామగిరి మండలం ముస్త్యాల రామాంజికి చెందిన ఆవునూరి సుజన్ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి శ్రీధర్ బాబుకు ఎల్ఓసి కొరకు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో రెండు లక్షల 50 వేల రూపాయలను మంజూరు చేయించి తమ వ్యక్తిగత సహాయకులు ద్వారా చెక్కును బాధితునికి అందజేయడం జరిగింది.ఈరోజు సి మంజూరు చేయించిన శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు జిల్లా స్థాయి చెస్ పోటీలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 19 :** ఇంటర్ నేషనల్ చెస్ డే ను పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా చదరంగ సమాఖ్య, నూగురి మహేందర్ సంయుక్త ఆధ్వర్యంలో పెద్దపల్లిలో ఆదివారం నూగురి నింబయ్య స్మారక చదరంగ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు గడ్డాల శ్రీనివాస్, ఎం.భాను విజయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన క్రీడాకారులు ఉదయం 9 గం.లకు పెద్దపల్లి అమర్ నగర్ లోని గాయత్రీ విద్యానికేతన్ స్కూల్ లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.ఈ పోటీలలో విజేతలకు 8 నగదు బహుమతులు మొదటి బహుమతిగా రూ.1500, ఎనిమిదో బహుమతిగా రూ.200, అండర్-9, అండర్-15 క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. చెస్ బోర్డులు, పావులు క్రీడాకారులు వెంట తెచ్చుకోవాలని, క్రీడాకారులకు మధ్యాహ్న భోజన సౌకర్యం ఉందని తెలిపారు. మరిన్ని వివరాలకు జి.శ్రీనివాస్ సెల్: 9515342207, కొక్కిన దేవేందర్ గౌడ్ సెల్: 9989198432, సూరజ్ సింగ్ సెల్: 8096659481 లో సంప్రదించాలని సూచించారు.

# తలుపున గోదావరి ఉన్న తాగునీరు అందించలేదు

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 19 :** తలుపున గోదావరి ఉన్న ధర్మపురి పట్టణంలో తాగునీరు అందించడంలో గత ప్రభుత్వంలో మంత్రి గా చేసిన కొప్పుల ఈశ్వర్ విఫలమయ్యారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. శనివారం ధర్మపురి పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ వెజిటెబుల్ మార్కెట్‌ను స్థానిక నాయకులు,అధికారులతో కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయల నిధులతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రజలకు, రైతులకు అందుబాటులోకి రాకపోవడం బాధాకరమనీ,మార్కెట్లో షెడ్ లలో నిర్మించిన గద్దెలు ఎత్తుగా వుండడంతో అమ్మకాలు జరిపేందుకు రైతులు, చిరు వ్యాపారులు,ఇబ్బందులు పడుతున్నామని తన దృష్టికి తీసుకువచ్చారని,అట్టి సమస్యను మున్సిపల్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు. మున్సిపల్ శాఖ అధికారులు,స్థానిక రైతులు,కూరగాయల వ్యాపారులతో మాట్లాడి వారి సూచనలను పరిగణనలోకి తీసుకుని తగిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులుకు సూచించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ పెద్దలు తలాపున గోదావరి ఉన్న పట్టణంలో తాగునీటిని సరఫరా చేయడంలో విఫలమయ్యారని,రాబోయే రోజుల్లో పట్టణంలో శాశ్వత మంచినీటి సరఫరా చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని,అమృత్ పథకంలో భాగంగా మార్కెట్ అవరణతో పాటు,మాతశిశు హాస్పిటల్ ఆవరణలో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనుల కూడా వేగంగా కొనసాగుతున్నాయని,పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించమన్నారు. బోల్ చెరువుతోపాటు,అమృత్ పథకంలో భాగంగా వాటర్ ట్యాంక్ లను ఏర్పాటు చేయడంతోపాటు,అక్కపెల్లి రిజర్వాయర్ను పూర్తిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానేరులో ఘనంగా బోనాల వేడుక

**-ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు..కోలాటాల ప్రదర్శనలు**
**-బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించిన చిన్నారులు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 19 :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ వేడుకలను శనివారం కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల ఆవరణాలను మామిడి తోరణాలు, రంగ వల్లులతో అందంగా అలంకరించారు. పాఠశాలకు చెందిన మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో ఇంటివద్ద నుంచి బోనం ఎత్తుకొని పాఠశాలకు హాజరయ్యారు. పలువురు చిన్నారులు పోతు రాజుల వేషాధారణలో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అంతుముందు ఈ వేడుకలను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించి మాట్లాడారు. ఆషాఢమాసంలో జరిగే అతి పెద్ద పండగ బోనాలు అని అన్నారు. ప్రతి సంవత్సరం విద్యాసంస్థల్లో బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బోనాలు అమ్మవారిని పూజించే హిందువుల పండుగ. పండుగ మొదటి, చివరి రోజులలో ఎల్లమ్మ దేవికి ప్రత్యేక పూజలు చేస్తారన్నారు. భోజనం అని అర్థం కలిగిన బోనం దేవికి సమర్పించే నైవేద్యం అని మహిళలు వండిన అన్నంతో పాటు పాలు, పెరుగు, బెల్లం, కొన్నిసార్లు ఉల్లిపాయలతో కూడిన బోనాన్ని మట్టి లేక రాగి కుండలలో తమ తల పై పెట్టుకుని డప్పుగాళ్ళు, పోతు రాజుల విన్యాసాలతో దేవి గుడికి వెళ్ళి బోనం సమర్పిస్తారని విద్యార్థులకు వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బోనాలను రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు బోనాలతో నగరంలోని పలు వీధుల్లో పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు. ర్యాలీలో భాగంగా విద్యార్థులు చేసిన పోతు రాజుల విన్యాసాలు, చిన్నారుల కోలాటాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం సిరిసిల్ల , హైదరాబాద్ బైపాస్ రోడ్ లోని పోచమ్మ దేవాలయంలో అమ్మ వారికి బోనంను సమర్పించారు. ఈ వేడుకల్లో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి, ప్రిన్సిపల్‌లు, వైస్ ప్రిన్సిపల్‌లు, కో ఆర్డినేటర్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో దళితులు వివక్షకు గురవుతున్నారు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 19 :** పెద్దపల్లి జిల్లాలో దళితులు వివక్షకు గురవుతున్నారని పలువురు దళిత నాయకులు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దృష్టికి మరియు కమిషన్ సభ్యుల దృష్టికి దళితుల సమస్యలు చైర్మన్ బక్కి వెంకటయ్య కి కమిషన్,సభ్యులకు తెలియజేశారు. పెద్దపల్లి జిల్లాలో ఎస్సీ ఎస్టీ వర్గాల వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, దృష్టికి కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకు రావడం జరిగింది,, పెద్దపల్లి జిల్లాలో ఇతర కులాల చేత దళితులు అనేక రకాల దాడులు, కుల వివక్ష, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని వీటిపై ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య ,దృష్టికి, కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ తీసుకువెళ్లడం జరిగింది. అధికారుల,దృష్టి తీసుకు వెళ్లిన పట్టించుకోవడం లేదని చైర్మన్ కి, కొంకటి లక్ష్మీనారాయణ గారికి, వివరిం చారు,ప్రభుత్వ ఉపాధ్యాయుడు లింగమల్ల శంకరయ్య విషయంలో కూడా అధి కారులు ఉదాసీనంగా వ్యవహరి స్తున్నారని అన్నారు, చెయ్యని తప్పుకు గతంలో సస్పెండ్ కు గురి అయిన ,లింగమల్ల శంకరయ్య సమస్యను,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకుల విజ్ఞప్తి మేరకు, కమిషన్ చైర్మన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ ,సస్పెండ్ ఎత్తి వేయించి తిరిగి ఉద్యోగం ఇప్పించారని అన్నారు, చైర్మన్ కమిషన్ సభ్యులు చొరవ తీసుకోకుంటే లింగమల్ల శంకరయ్య ని ఇంకా అనేక ఇబ్బందులకు గురి చేసే వారిని ఆవేదన చెందారు,దళితుల సమస్యల పరిష్కారంలో అంకితభావంతో పనిచేస్తున్న చైర్మన్ బక్కి వెంకటయ్య ని అందుబాటులో ఉన్న కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణని శాలువాతో ఘనంగా సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుర్మపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య ,, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు , ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు లింగమల శంకరయ్య , ప్రముఖ సంఘ సేవకులు,డాక్టర్ గూళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో
# లిఫ్ట్ కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించలేదు

**-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ లిఫ్ట్‌ల గురించి మాట్లాడడం సిగ్గుచేటు**
**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 19 :** గత ప్రభుత్వంలో మంత్రి గా ఉన్న కొప్పుల ఈశ్వర్ లిఫ్ట్ పనులకు బిల్లులు చెల్లించకుండా నేడు రైతు ల పై ప్రేమ ఒలకబోస్తూన్నారని రాష్ట్ర ఎస్సి,ఎస్టి,మైనార్టీ దివ్యంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. ఇన్ని రోజుల రైతులను పట్టించుకోకుండా నేడు రైతాంగానికి సాగునీటి విషయంలో మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడడం సరికాదని,పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గ రైతాంగానికి ఏం చేశారో చెప్పాలన్నారు. కాళేశ్వరం అదనపు టీఎంసి పేరుతో వెయ్యి ఎకరాల రైతుల భూములను లాక్కొని మేఘా కంపెనీకి అప్పజెప్పిన ఘనత కొప్పుల ఈశ్వర్ దేనని,రాష్ట్రంలో ఏ మంత్రి,ఎమ్మెల్యే చేయనివి ధంగా దొంతాపూర్, జైన, రాజారం,ధమ్మన్నపేట రైతాంగానికి గోదావరిలో నీరురాకపోవడంతో,లిఫ్టులు పనిచేయక,పంటపొలాలకు నీరందక, రైతులు ఇబ్బందులు పడితే,సీఎం దృష్టికి తీసుకువెళ్ళిన వెంటనే ఒక టీఎంసి నీటిని సాగుకోసం వదిలిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని,బీఆర్ఎస్ ప్రభుత్వంలో అకాలవర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎంత నష్ట పరిహారం అందించారో చెప్పాలని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో దమ్మన్నపేట వద్ద నిర్మించిన లిఫ్ట్ కు కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ లిఫ్ట్ ల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు.

# విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 19 :** ఎల్లారెడ్డిపేట మండల విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో, ఘనంగా బోనాల పండుగ సంబరాలు, జరిగాయి. విద్యార్థులు బోనం ఎత్తిన మహిళగా పోతరాజుల సంప్రదాయ వేషధారణలో నృత్యాలు,పూజలతో,భక్తిశ్రద్ధలతో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరరం విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ ఎండి లతీఫ్ మాట్లాడుతూ మన భారతీయ సంప్రదాయంలో ప్రతి పండుగకు ఒక చరిత్ర ఉన్నదని భవిష్యత్తు తరాలకు సంప్రదాయాల ఆవశ్యకత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శరత్ , ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పండ్ల మొక్కలను నాటుదాం కోతులను నివారిద్దాం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 19 :** గ్రామాల్లో పండ్ల మొక్కల నాటు కోతులను నివారిద్దామని దీపం గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డెల్టా క్లబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో సంతోష్ గుప్తా సారథ్యంలో మొక్కలను గ్రామాల్లో పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి 100 మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుందని ప్రతి మనిషి తమ ఇండ్ల వద్ద పండ్ల మొక్కలు నాటుకోవాలని పేర్కొన్నారు,. పండ్ల మొక్కలతో జీవనోపాధి కలుగుతుందని తమవంతుగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే బాధ్యత మనపై ఉందని అన్నారు. మొక్కలను నాటిన వారు తప్పకుండా వాడిని రక్షించాలని పేర్కొన్నారు.